క్లుప్తంగా

పేద కుటుంబాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం



చెక్కు అందిస్తున్న పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి

వీణవంక: మండల కేంద్రంలో యూప్‌టీవీ అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి 200 మంది నిరుపేద విద్యార్థులకు ప్రతినెల రూ. వెయ్యి చొప్పున ఆరు లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. పేద కుటుంబాల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, ఆరోతరగతి నుంచి 12వ తరగతి పిల్లలపై విద్య కోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. తన ఆర్థిక ఎదుగుదల చదువుతోనే సాధ్యమైందని, సమాజ సేవలో భాగంగా వీణవంకలో కంప్యూటర్ ఎడ్యూకేషన్ ప్రారంభించానన్నారు. కంప్యూటర్ ఎడ్యుకేషన్‌తో 63 మంది పలు కంపెనీల్లో ఉద్యోగాలు పొందారని, వచ్చే విద్యా సంవత్సరంలో బైజ్యూస్ క్లాస్‌లను రూ.99లకే అందుబాటులోకి తీసుకువస్తానని అన్నారు. ఉన్నత చదువుతో విదేశాల్లో ఉద్యోగాలు పొందవచ్చాన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అబ్బుల హమీద్, మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, సమ్మిరెడిడ, వెన్నంపల్లి నారాయణ, తాళ్లపెల్లి కూమారస్వామి, శ్రీధర్, లోకేష్, వంశీకృష్ణ, సముద్రాల రమేష్, రాజిరెడ్డి, రాకేష్, శ్రావణ్, కార్తీక్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రామడుగు: మండలంలోని షానగర్ గ్రామ బీజేపీ అధ్యక్షుడు మినుకుల శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సైండ్ల కవితకర్ణాకర్, ఎంపీటీసీ కొత్త పద్మ వెంకటేశం, బీజేపీ నాయకులు కట్ట రవీందర్, భాస్కరాచారి, వెంకన్న, పర్లపెల్లి శంకరయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

వినోద్‌కుమార్ కృషితోనే పవర్ క్లస్టర్

రామడుగు: సిరిసిల్లకు మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కృషితోనే పవర్ క్లస్టర్ రాబోతుందని జై తెలంగాణ ఫౌండేషన్ చైర్మన్ సాతర్ల వివేకానంద ఒక ప్రకటనలో తెలిపారు. 2016లో పవర్ క్లస్టర్ కోసం పార్లమెంట్‌లో మాట్లాడారని, పొన్నం ప్రభాకర్ చేసింది ఏమి లేదన్నారు. వినోద్‌కుమార్‌పై వ్యక్తిగత దూషణలు మానుకోవాలని హితవు పలికారు.

విధుల్లో చేరిన జేపీఎస్‌లు

శంకరపట్నం: మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారని ఎంపీడీవో బషీరొద్దీన్ తెలిపారు. కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్ పోటీలను సోమవారం ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

హిందూ ఏక్తాయాత్రకు తరలిన నాయకులు



శంకరపట్నం: కరీంనగర్‌లో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్రకు మండలం నుంచి ఆదివారం బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, మండల ఇన్‌చార్జి భాస్కరాచారి, నరేందర్, సంపత్, సతీష్, అనిల్, రమణారెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో నేటి నుంచి నిర్వహించే సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్ కోరారు. ఆదివారం ఏర్పాట్లను ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంఈవో వేణుకుమార్, మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్, మండలంలోని పీఈటీలు పరిశీలించారు. క్రీడల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు తెలిపారు.

లక్ష్మారెడ్డి మృతికి సంతాపం

కరీంనగర్: సిరిసిల్ల సెస్ మాజీ చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దోర్నాల లక్ష్మారెడ్డి మృతికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. సెస్ సంస్థ అభివృద్ధికి లక్ష్మారెడ్డి విశేషమైన కృషి చేశారని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి



రామడుగు: శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మారుతినగర్ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం, కొత్తపల్లిలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో పెద్దహనుమాన్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు వేద మంత్రోచ్చరణలతో స్వామివారికి అభిషేకం, గణపతి, నవగ్రహ పూజ, హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థ ప్రసాదాలు వితరణ, మ హా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనగంటి మ ల్లయ్య, శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు బొద్దుల రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ పొ నగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ శారద, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత భక్తులు పాల్గొన్నారు.

కన్నాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ పురాతన బాలాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం చందన పంచామృత అభిషేకం వేదపండితులు మధుసూదనాచార్యులు చేశారు. పుష్పాలంకరణ, అష్టోత్తర శతనామావళి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సదానందం దంపతులు, పిన్‌రెడ్డి రాంరెడ్డి దంపతులు, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహం ఆవిష్కరణ

శంకరపట్నం: మండలంలోని ముత్తారం సీతారామచంద్రస్వామి గుట్టపై అభయాంజనేయస్వామి విగ్రహాన్ని వేదపండితులు ఆవిష్కరించారు. గుట్టపై భారీ అభయాంజనేయస్వామి విగ్రహాన్ని కలకుంట రంగారావు, గోపాల్‌రావు, పెద్ద హనమంతరావు, చిన్నహనమంతరావు, అల్లాడి వెంగళరావు, వొల్లాల మధుసూదన్‌రావు, బొయినిపెల్లి సుధాకర్‌రావు, పూర సంపత్‌రావు నిర్మించారు. అనంతరం హోమం ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రేణుక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, తదితరులు ఉన్నారు.

దత్తోజీపల్లిలో శ్రీసీతారాముల కల్యాణం

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీ హనుమాన్ దేవాలయంలో వేదపండితులు రిషీ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ అజయ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకట్‌రెడ్డి, నిర్వాహకులు గంట్ల గోవిందరెడ్డి, ఎడవెల్లి రవి, మాధవరెడ్డి, సంజీవ్, మహేందర్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

చొప్పదండి: హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సరగడ్డలోని పాత హనుమాన్ ఆలయంలో స్వామివారికి అభిషేకం చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతిగౌడ్, చంద్రయ్య, వెంకన్న, రవి, గోపాల్, అనిల్, శ్రీమాన్, వెంకటేశ్, జనార్ధన్, సాయిక్రిష్ణ, ప్రకాశ్, హనుమాన్, సాయి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

తాపాలగుట్టకు హనుమాన్ భక్తుల క్యూ..

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ శివారు మానేరు డ్యామ్‌లోని తాపాల లక్ష్మీనసింహ స్వామి గుట్టకు ఆదివారం హనుమాన్ భక్తులు, మాలధారులు క్యూ కట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా తరలివచ్చిన కొండపై ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది దీక్షాపరులు అక్కడే మాల విరమణ చేశారు. ఇటీవల కొండపైకి మెట్లు నిర్మించడంతో స్వామివారి దర్శనం సులభమైందని భక్తులు తెలిపారు.



అభయాంజనేయస్వామి విగ్రహం ఆవిష్కరణ



జమ్మికుంట: పూజల్లో వేద పండితులు ,భక్తులు



శంకరపట్నం: బాలాంజనేయస్వామి ఆలయంలో..



చొప్పదండి: పూజలు చేస్తున్న భక్తులు



తాపాల గుట్ట మీదికి వెళ్తున్న భక్తులు

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



ఆరోగ్య మేళాలో వైద్యసిబ్బంది, మహిళలు

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా పర్యవేక్షణలో ఆదివారం హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లో ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్స్ స్వరూప, రత్నకుమారి, అరుణ, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, జీవీఆర్ దళిత ద్రోహులు



మాట్లాడుతున్న నగునూరి శంకర్

గన్నేరువరం: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు దళిత ద్రోహులని బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. నుస్తులాపూర్ సహకార సంఘం చైర్మన్ పదవి తొలిసారి మండలానికి చెందిన వ్యక్తికి వస్తే పదవీకాలం పూర్తి కాకముందే క్యాంపు రాజకీయాలతో రాజీనామా చేయించారని, ఇద్దరి ప్రమేయం లేకపోతే ఖాసీంపేట గ్రామం శ్రీ మానసాదేవి ఆలయంలో ప్రమాణం చేసి నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్‌తో దళితులకు అనేక అవమానాలు జరిగాయని, నేరేళ్ల దళితులపై అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేసిందన్నారు. బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన మాంకాలి శ్రీనివాస్ ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట నిప్పంటించుకుంది వాస్తవం కాదా ఇదే మండలంలో సుశీల అనే మహిళకు డబుల్‌బెడ్‌రూం ఇలు ఇస్తానని మోసం చేయలేదా అని ప్రశ్నించారు. దళిత సీఎం, మూడెకరాల భూమి, దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు అన్యాయం జరగకపోతే కచ్చితంగా ప్రశ్నిస్తానని హెచ్చరించారు. సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గడ్డం సుమిత్‌రెడ్డి, పర్శరాం, హరీష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మచ్చ మురళికృష్ణ, యువ మోర్చా ఉపాధ్యక్షుడు జాడిగేపు వినయ్, బోడ శ్రీనివాస్‌రెడ్డి, బద్దం పర్శరాంరెడ్డి, బోయిని లక్ష్మణ్, కోటిరెడ్డి, కొంకటి గణేశ్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ప్రవేశ పరీక్ష రద్దు చేయాలి



మాట్లాడుతున్న మారెళ్ల శ్రీలత, తదితరులు

కరీంనగర్: ఆశా వర్కర్లకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష రద్దు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత డిమాండ్ చేశారు. ఆదివారం కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఇప్పుడు పరీక్ష పెట్టి 50 శాతం మార్కులు లేకపోతే ఆశాగా పనికి రారని తీసేస్తామని ప్రభుత్వం బెదిరించడం సరికాదన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన పోరాటాలను విజయవంతం చేయడానికి జిల్లా కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈనెల 22న మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రాలు ఇవ్వడం, 29న డీఎంహెచ్‌వోకు వినతి, జూన్ 5న ఆశాడే సందర్భంగా పీహెచ్‌సీల ఎదుట ధర్నా, జూన్ 15న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఆశాలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాళ్లు విజయలక్ష్మి, సదా, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హనుమత్ మహాయజ్ఞం



పూర్ణాహుతి ఘట్టంలో నరేందర్ రెడ్డి దంపతులు

కొత్తపల్లి: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఏపీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలోని బాల హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతిని పురష్కరించుకొని మూడు రోజులుగా నిర్వహిస్తున్న సుందరకాండ హనుమత్ మహాయజ్ఞం ఆదివారం కన్నుల పండవగా ముగిసింది. చివరిఘట్టమైన పూర్ణాహుతి, శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీరామునికి పట్టాభిషేకం ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో ముగించారు. ప్రముఖ వేదపండితులు శ్రీమాన్ వేదాంతచార్యులు పర్యవేక్షణలో హనుమాన్ మూలవిరాట్టుకు విశేషంగా వివిధ ఫల, పుష్ప, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో మన్యుసూక్త పఠనంతో వైభవంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి, డాక్టర్ వనజారెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులయ్యారు.

రూ.లక్ష విరాళం

కరీంనగర్: శ్రీసరస్వతీ శిశుమందిర్ నూతన భవన నిర్మాణ నిమిత్తం పొలాడి సత్యనారాయణరావు ఆదివారం రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్‌రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘ చాలక్ సమితి కార్యదర్శి సత్యనారాయణ, హెచ్ఎం రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో కమిటీలను ఎన్నుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీరామ్‌శ్యాం

జమ్మికుంట: మండలంలోని వావిలాల గ్రామ బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక కోసం ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యాం హాజరై మాట్లాడారు. సమన్వయంతో నూతన గ్రామ, కుల సంఘం కమిటీలను 16వ తేదీ లోపు ఎంపిక చేసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డె మమత దుర్గా ప్రసాద్, ఎంపీటీసీ మర్రి మల్లేశం, కోఆప్షన్ సభ్యులు రఫీ, బీఆర్ఎస్ నాయకులు మహేంద్రాచారి, కొండ అర్జున్, సంపత్, సతీష్, శ్రీనివాస్, శంకర్, నవీన్, సదానందం, శబ్బీన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

- కార్యకర్తలను బీఆర్ఎస్
- కంటికి రెప్పలా కాపాడుకుంటుంది
- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్: కార్యకర్తలను బీఆర్ఎస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. పోరండ్ల గ్రామానికి చెందిన కార్యకర్త కిన్నెర వేణు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పార్టీ తరపున మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో వేణు తల్లి సుజాతకు అందించారు. ఈసందర్భంగా రసమయి మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రతీ కార్యకర్తను కుటుంబ సభ్యులుగా భావించే నేత సీఎం కేసీఆర్ అని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో కార్యకర్తలందరికీ బీమా చేయించామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం దేశంలోని ఏ పార్టీలో లేదని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి అండా అని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు రావడానికి నేతలు, కార్యకర్తలు శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి మానకొండూరు జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి, వావిలాల విజయ్ రెడ్డి, గాజ సాగర్ , శాతరాజు యాదగిరి,

భూమిపూజ

మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెంలో ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ.5 లక్షలతో యాదవ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఈదులగట్టెపల్లి, చెంజర్ల, గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్, వన్నారం గ్రామాలలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, సర్పంచులు దేవ సతీష్‌రెడ్డి, రాజు, రమేష్, కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా..

- గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్స్
- జిల్లాలో మొదటి విడుత 30 రూంల ఏర్పాటుకు చర్యలు
- వెలిచాలలో తొలి రీడింగ్‌రూం
- అధికారుల కసరత్తు,స్థల పరిశీలన



రీడింగ్ రూం పరిశీలనలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్‌గౌడ్, అధికారులు (ఫైల్)

రామడుగు: ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే నిరుద్యోగులకు మరింత అండగా ఉండేలా ప్రభుత్వం గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కసరత్తు ప్రారంభించింది. దీని కోసం గ్రామాల్లో అందరికి అందుబాటులో ఉండేలా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి తొలి విడుతగా 30 పబ్లిక్ రీడింగ్ రూంలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు.

తొలి రీడింగ్ రూం వెలిచాలలో...

జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు రీడింగ్ రూమ్స్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించగ తొలి రీడింగ్‌రూం మండలంలోని వెలిచాలలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గ్రంథాలయశాఖ కార్యదర్శి సరిత గ్రామ ప్రజలకు అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఇటీవల పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి అవసరమైన అన్నిరకాల పుస్తకాలను రీడింగ్ రూంలో అందుబాటులో ఉంచనున్నారు. విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను సాధించే దిశగా ఎదగాలని అధికారులు కోరుతున్నారు.

సంతోషంగా ఉంది



మా గ్రామంలో తొలి పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. యువతకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రీడింగ్ రూం ఏర్పాటుకు కృషి చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు కృతజ్ఞతలు.

– వీర్ల సరోజన, సర్పంచ్, వెలిచాల

వినియోగించుకోవాలి



గ్రామంలో ఏర్పాటు చేయనున్న రీడింగ్ రూంను నిరుద్యోగులు వినియోగించుకోవాలి. రూంలోని పుస్తకాలను చదివి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలి. గ్రామాల్లో ఇలాంటివి ఏర్పాటు చేయడం శుభపరిణామం.

– ఉప్పుల శ్రీనివాస్, వెలిచాల

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



రామడుగు: మండలంలోని దత్తోజీపల్లిలో పలువురు రైతులు పంటపొలాల్లో లూజ్ విద్యుత్‌వైర్లతో ఇబ్బందిపడుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికందే ఎత్తులో వైర్లు ఉన్నాయని విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా లూజ్‌లైన్లు సరిచేయాలని రైతులు కోరుతున్నారు.